1. ప్రార్థన

శ్రీ గణనాయక సిద్ధివినాయక
గజవదనా శ్రీ విఘ్నేశ్వరా
భవభయహరణా వందిత చరణా
మూషికవాహన విఘ్నేశ్వరా ॥
పార్వతితనయా పరిణతహృదయా
బుద్ధిసిద్ధి సంభావిత సదయా॥
మనసు మూషికము ఆశ దిగ్గజము
రెంటికి కుదరని సంఘర్షణము
ప్రకృతి దేవాహేఫరమ పావనా
మూషిక–గజ సంయోజితయోగా ॥శ్రీగణ॥

2. అనగనగా ఒక ఊరు
ఆ ఊరిలో ఇద్దరు స్నేహితులు
వారిని రామలక్ష్మణులె అన్నారు ॥
ఒకరిది చెదరని బుద్ధిబలం
వేరొకరిది చెరగని కండబలం
ఇరువురి మమతలు ఒకేనారిపై
ఇరువురి ఘర్షణ ఒకే ఆమెపై
ఆ యువతి పాడినది ఓ పాట
అంతుపట్టలేదిద్దరికీ –
విచిత్రమే ఈ ఊరి కథ
ఇరువురు మిత్రుల ప్రేమకథ ॥

3. ఎందుకే వగచేవు మనసా
ఎందుకే మురిసేవు వయసా?
పాముపాకిన పొగడ చెట్టై
ముడుచుకొని మూల్గేవు నీవు॥
ముత్తయిదు పూలపై మెత్తగా తలఆన్చి
చూడవే అటువంక సూర్యదేవుడు నిల్చె
కొత్తరాగాలకు మనసు పులకించెను
శిరసు హృదయానికి వీడ్కోలు పలికెను ॥ఎందుకే॥

4. పద్మిని: జోలపాట

వచ్చేను వచ్చేనురా రౌతొకడు వచ్చేనురా
ఏ ఊరివాడతను ఏ పేరు వాడతను ॥వచ్చేను॥
మెరిసేటి తెలతెల్ల వస్త్రాలు ధరియించి
ధవళ అశ్వమునెక్కి వచ్చేను వచ్చేనురా॥
జో.....
అశ్వాము పరుగెత్తి వచ్చేను వచ్చేనురా॥
ఏ ఊరు పయనామొ ఎరుగరాదెవరికి ॥వచ్చేను॥

5. భాగవత: పద్మిని కపిలుల సమాగమం

రెక్కలను విప్పారసాచి క్రిందినేలను కాలదన్ని
ఆకాసంలో కెగిరిపోయాను ఏడులోకాల్ చుట్టివచ్చాను
ఒడిలో పాపడు ఉండే తొడమీద ప్రియుడుండె
పెదిమాలు ఎరుపెక్కె విధిరాల ఏమిటా?
ఎరుగనేర్వకనుంటి ఎరుగనేర్వనునేను ॥

6. పద్మిని-కపిలుల సమాగమం : స్త్రీల బృందగానం

జలపాతం ఉరకలు వేస్తూ నదినెప్పుడు నవ్విస్తుంది
ఒడ్డున ఒరుసుకుపోతూ పూలను నవ్విస్తుంది
సుమబాలను నవ్విస్తుంది
సుడిగుండం నాభిలో ఎండిన ఆకుల్ని ముంచి
తరగలుగా ఆడిస్తుంది అలలమీద ఊయలలూగిస్తుంది
నాచుకంబళిమీద నేస్తాలు కడుతుంది
అంతటా తానుగా నర్తిస్తుంది.

7. భాగవత: కత్తియుద్ధం

బరిలోకి దిగినట్టి కోడిపుంజువోలె
పాదమొకపాదముతో పెనవేసుకొనపోయి
కన్నులతో కన్నులను తాపడము చేసి
ఇద్దరము జంటగా నాట్యమాడేము
మంత్రకత్తే ఒకతె దప్పిగనుగొన్నదని
అతడెరుగనేనెరుగదూ - ఈ అంతరంగపుమథన॥

అవనినే చీల్చింది అవనిలోకింకింది
క్షణక్షణం చావుకు పంజాలు విసిరింది
జ్ఞానమ్మువలననే క్షమ పెరుగునను రుషికి
మరణమ్ముపై ధ్యాసలేదు ఆ రుషికి
మరణమంటేనే జ్ఞానమ్ములేదు.

8. పద్మిని సహగమనం: స్రీల బృందగానం

పోయిరావేతల్లి పోయిరా చెల్లి
చందనపు పల్లకీ ఎక్కిపోవమ్మ
అగ్నిలామెరిసేటి పగడాల పరుపెక్కి
ప్రేమతో మండేటి దండల్ని మెడదాల్చి॥

ముత్తయిదుపూచెట్టు విరిదండ కట్టంగ
మకరంద పుష్పాలు వెలుగులే నింపంగ
జాజుల్లు మల్లెలు దారువే చూపంగ
భయమన్న దెరుగాక బాధంటే వెడవాక
పోయిరావేతల్లి పోయిరావమ్మా॥

9. సహగమనం తరువాత: స్త్రీల బృందగానం

ఒక్కమేనువాసనకె
ప్రేమంటుకు పోవాలా?
కోరికలా మానుకూ విరులెన్నో పూయవా?
ప్రతి మానుకు ఒకపువ్వే నచ్చునంటె చెల్లేనా?
ఒక గుండెకు ఒక శిరసు ఒక కంటికి ఒక పాప

సిగ్గెగ్గుల మాలఏల? విడిపోవగకుందనేల?
అవనిలోని కింకుతున్న రక్తం
ఆకసాన గుబాళించె పాటగా॥